జ్ఞానమూ: నాగరికతా

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

భూమిమీద ప్రాణులు అవతరించాక మానవుడు పుట్టేవరకూ దీనికి నివాసం లేదు. మానవుడు పుట్టగానే అజ్ఞానాన్ని కేవలం తెలుసుకోవటమే జ్ఞానం అని చేసే ప్రయత్నం ఆరంభమైంది. అయితే మనం అజ్ఞానాన్ని కేవలం జీవ సంబంధమైన అజ్ఞానం అనీ, సామాజిక అజ్ఞానం అనీ రెండు రకాలుగా విభజించుకోవటం అవసరం. జీవసంబంధమైన అజ్ఞానం అంటే ఆకలి, దప్పి, కామం, నిద్ర, భయం, కోపం, ఆనందం, ఆశ, నిరాశ, ఆయాసం, విశ్రాంతి, ఇవి మొదలైనవి. ఈ అజ్ఞానం కేవలం జీవ సంబంధమైనది కాబట్టి మానవుడు ఆధ్యాత్మికం పెంచుకోవటమే ఇప్పటికైనా సంఘంలో సంక్షోభం పెంచినపుడు అన్నిటికన్నా ముందు మూఢనమ్మకాలు ప్రబలుతాయి. హిట్లరు ఆధిపత్యం కింద జర్మనీలోనూ, ఈనాటి అమెరికాలోనూ మూఢనమ్మకాలు అపారంగా విస్తరించటానికి కారణం జనసామాన్యానికి విజ్ఞానం ఉపయోగించకుండా పోవటమే. ఇది జ్ఞానంతప్పిన విస్తరించే అజ్ఞానం. దీనితో పోలిస్తే నేటికు పోతూ జంతువులు బాగా దొరికితే ఒక జంతువును "అమ్మవారికి" ఇచ్చుకుంటానని మొక్కుకునే ఆదిమమానవుడిది మూఢవిశ్వాసం కాదు—అది కేవలం అజ్ఞానం మాత్రమే.

అజ్ఞానానికీ, మూఢవిశ్వాసానికీ గల ఈ తేడా తెలుసుకున్నట్టయితే మనం అభివృద్ధి చెందగలుగుతాం. ఔషధాలవల్ల నమ్మకంగా నయమయే రోగాలచికిత్సకు భూతవైద్యుణ్ణి పిలవటం మూఢవిశ్వాసం. ఉన్న జ్ఞానాన్ని ఉపయోగించుకోలేక లేప్పుడు సాధనాలను ఆశ్రయించటం మూఢవిశ్వాసం, దురాచారం. దాన్ని సంఘమే అరికట్టాలి. ఉదాహరణకి, యంత్రాలద్వారా తప్ప వివిధ దేశాల మధ్యగల విభేదాలు పరిష్కారం కావనుకోవటం మూఢవిశ్వాసం. పెట్టుబడి దారీ విధానంద్వారా తప్ప ప్రజలకు కావలసిన సంపద ఉత్పత్తి కాదనుకోవటం మరొక మూఢవిశ్వాసం. సాంఘిక వైతన్యం ద్వారా ఈ మూఢవిశ్వాసాలు తొలగించవచ్చు.

కాని అజ్ఞానం అలాంటిది కాదు. అజ్ఞానాన్ని శాస్త్ర పరిశోధకులు మాత్రమే పారదోలగలరు. ఒకవంక మానవులు జ్ఞానం సంపాదించి సాంఘిక పరిణామానికి పునాదు వేస్తూంటే-మరొకవంక మూఢ విశ్వాసాలు ఈ పరిణామాన్ని అరికట్టటానికీ, నాగరికత అందరిసొత్తూ కాకుండా ఉండటానికీ తోడ్పడుతూ వచ్చాయి. నాగరికతను తమ చెప్పుచేతలలో ఉంచుకుని, మిగిలిన వారికి అందుబాటులో లేకుండా చెయ్యటానికి కృషిచేసే పద్ధతులు మూఢవిశ్వాసాలనుబలపరుస్తూ సృష్టిస్తూ వచ్చాయి. అందుచేతనే వర్గరహిత సాంఘిక వ్యవస్థ ఏర్పడిన దేశాలలో విజ్ఞానాభివృద్ధి హెచ్చుగా కనబడుతుంది.

పదివేల ఏళ్ళక్రితం, పాతరాతియుగం ముగిసేనాటికి, మానవుడు తన పురోభివృద్ధికి అవసరమైన మూలపరికరాలన్నీ చేయగలస్థితిలో వున్నాడు. నిప్పును శక్తిసాధనంగా వుపయోగించనేర్చాడు. అది మొదలు మానవుడి విజ్ఞానం శాఖోపశాఖలుగా విస్తరిస్తూ వచ్చింది. జ్యోతిశ్శాస్త్రం, కాలజ్ఞానాన్నీ, ఋతువులను ముందుగా తెలుసుకునే జ్ఞానాన్నీ ఇచ్చింది. ఔషధజ్ఞానం వ్యాధి చికిత్సకు పనికి వచ్చింది. భౌతికశాస్త్రం లోహాలను మనిషి అందుబాటులోకి తెచ్చింది. వృక్షశాస్త్రం రకరకాల పైరులు పండించటానికీ, కొత్తరకం వృక్షజాతులు మనిషి ఉపయోగానికిగాను సృష్టించటానికీ పనికివచ్చింది. పదార్థ విజ్ఞానశాస్త్రమూ, రసాయనశాస్త్రమూ, మానవ జీవితాన్ని కొంతలో సౌఖ్యమూ, సౌలభ్యమూ చేకూర్చాయి.

రాయి, కొయ్య, కొమ్ము, దంతము మొదలైన పదార్థాలను ఉపయోగించి పదివేల ఏళ్ల క్రితం తయారుచేసుకున్న మూల పరికరాల సహాయంతో మానవుడు అనేకవేల, లక్షల కొత్తపరికరాలను ఈ మధ్యకాలంలో తయారు చేసుకుని వాటిద్వారా తన జ్ఞానాన్ని పెంపొందించుకున్నాడు. కంటికి కనిపించని అతిసూక్ష్మ క్రిములను మైక్రోస్కోపులో చూడవచ్చు. ఒక్కరక్తం బొట్టును పరీక్షించి ఈనాటి వైద్యుడు రోగి తాలూకు రోగాన్ని కనిపెడతాడు. భౌగోళశాస్త్రజ్ఞుడు 200 అంగుళాల నిడివిగల దూరదర్శకంలో ఆకాశం అంచులు చూస్తాడు. రేడియో తరంగాలు మన్నుతో మెత్తారు.

మెహెంజోదారో, హరప్పల తవ్వకాలలో ముద్రలు బయలు పడ్డాయేగాని, వాటి నిజమైన తయారుచేసేవారో తెలియలేదు. కాని ఇక్కడ తవ్వకాలలో ఆ విషయం కూడా తెలుసుకొనేటందుకు వీలు చిక్కుతూంది.

ముద్రల ప్రతిబింబాలు తడిమన్న ముద్రలమీద తీసుకొనేవారు. దానిని పుల్లలకు గుచ్చి ఆవంలో పెట్టేవారు. గట్టిగా దంపెట్టి ఆవం అంతా మట్టితో మెత్తేసేవారు. నెమ్మదిగా లోపలవున్న కాలాక ముద్రలూ, ఇతర మట్టి వస్తువులూ తీసేవారు. ముద్రలున్న మట్టిముద్దలెన్నో ఆవంలో దొరికాయి.

ఆవంలోని ఒక కానులో ఇల్లాంటి ముద్రలు కాలిన బూడిదలో 90 కి పైగా దొరికాయి. వాటిమీద సింధు లోయ ప్రజలు వాడిన లిపి, జంతు చిత్రాలూ వున్నాయి. ఒక్కటో అన్ని ముద్రలు కనపడిన్నట్టు లోథాల్ చాల ప్రాముఖ్యతగల రేవు పట్టణంగా వుండేదని స్పష్టం అవుతూంది. వర్తకులూ, వ్యాపారస్థులూ వాడే ముద్రలకి నుంచి గిరాకీ వుండేదన్నమాట.

ఈ ముద్రలూ, ముద్రికలూ గాక స్ఫటికపు పూసలు, పూసలూ, తూకపు రాళ్లు, రాగి కొడ్డు, ముసలు, నూరుసలూ, చేతి గాజులూ, కుండలూ మొదలయినవి కూడా ఎన్నో లభించాయి. పూసలు చేయడమూ, స్ఫటికపు పెంకులతో కత్తివాయులు చేయడమూ ఇక్కడ పెద్ద పరిశ్రమగా వృద్ధి పొందాయని తోస్తూంది. కుండలు కొన్నింటిమీద సుందరమైన బొమ్మలు చిత్రించి వున్నాయి.

తవ్వకాలవలన నగరం మూడు దశలలో జీవించినట్లు కనబడుతూంది. ప్రథమదశలో నగరం చుట్టూ కోటగోడ ఏర్పడలేదు. మధ్యదశలో కోటగోడ వచ్చింది. గోడ చెడిపోయినప్పుడు పచ్చి ఇటికలతో మళ్ళీ గోడ కట్టి నునుపుతేలేశారు.

కొన్నిచోట్ల ఇళ్ళు కట్టడానికి నగర పాయ్యడానికి 45 అడుగుల చదరం 18 అడుగుల ఎత్తుగల దిబ్బలు మట్టితోనూ, ఇటికతోనూ కట్టి వుండడం కనిపించింది. దీనినిబట్టి ఇక్కడ పరదేశభయం చాల హెచ్చుగా వున్నట్లు కనబడుతూంది.

మానవులోని కట్టడపు పద్ధతులు వంటివే ఇక్కడా ఆరు వేర్వేరు దశలలో వృద్ధిపొందినట్లుకనపిస్తున్నాయి. కాని ప్రక్కనే వున్న సబర్మతీ, భోగవతీనదుల వరదలు ఈ కట్టడాలు అవశేషాల్ని చాలవరకు తుడిచివేశాయి.

లోథాల్ తవ్వకాలతో బయటపడిన శుద్ధజాతి ముద్రిక. సింధు నాగరికతనాటి జంతులిపి దీనిమీదవుంది.

నాలుగువేల ఏళ్ళ నాటి శిథిల నగరం

పెద్ద వ్యాపార కేంద్రంగా పరిఢవిల్లిన లోథాల్ రేవు

అహమ్మదాబాద్ జిల్లా ధోలకా తాలూకాలోని సారగ్వాలా గ్రామంలో ప్రాచీనకాలపు లోథాల్ నగరావశేషాలు ఈమధ్య బయలుపడ్డాయి. సింధు లోయలో ఒకప్పుడు విలసిల్లిన హరప్ప నాగరికతకు గుర్తు చేసే బొమ్మలలిపి, జంతుచిత్రాలతో కూడినముద్రలు, ముద్రికలూ నూరుకు పైగా ఇక్కడ లభించాయి.

ఈ తవ్వకాలలో బయట పడిన ఈ లోథాల్ నగరం ప్రాచీన కాలపు రేవులలో ఒకటి. నాలుగు వేల ఏళ్లక్రితం ఇది చాలముఖ్యమైన నగరాలలో ఒకటి. సింధులోయలోని నగరాలతో ఈ నగరానికి వ్యాపార సంబంధాలున్నాయి.

సుగంధాయితోనూ, మట్టితోనూ తయారు చేసిన ముద్రికల మీద పీత శృంగి, ఏనుగు, ఎద్దు, పక్షులబొమ్మలు వున్నాయి. ఈ ముద్రలు వేసిన మట్టి ప్రతిబింబాలు అనేకం దొరికాయి. వాటి మీదనున్న లిపి, సింధులోయ ప్రజలు వాడిన లిపి ఒక్కటేనని పిస్తూంది. కనీసం అటువంటి లిపే నవాలి.

ఈ నగరం తవ్వుతూంటే ఒక పెద్ద ఆనం బయటపడింది. ఇది ఇటికలు పేర్చి కట్టారు. ఎనిమిది కానులుగా ఈ ఇటికలతో గోడలు కట్టారు. వాని మధ్య నున్న పొయ్యిలు సన్నగా వున్నాయి. మట్టి వుండలు (వుండేలుబద్దలలో వుపయోగించేవి), ముద్రికలు మొదలయినవి వీనిలో కాల్చారు. ఆవం అడుగు ఇటికలతో పట్టా వేశారు. గోడలు

నిప్పు కానూనులు కానీ కాలేదు; గాడిద తన్నులు తిన్నిశలవు పుచ్చుకోనూలేదు! అథవా ఆ లక్ష్మీదేవి ప్రత్యక్షమయినా... దాన్ని స్తోత్రంచేసి ఇంట్లో కూర్చోబెట్టకు చేయ మూసుకుంటాయి. ఈ మహాశయుడికి తెలియనుకూడా లేదు.

ఈశ్వరాభాయి ఈశ్వరుడికిమల్లేనే చాలా అమాయకుడు, నిర్గుణుడూ! ఈశ్వరుడు మనుష్యసృష్టితోపాటు పక్షుల్నీ జంతువుల్నీ సృష్టించి ఆఖరున విచారించినట్లే - ఈశ్వరభాయి కూడా ప్రాపంచిక వైషమ్యాల్ని ఎదుర్కొని చివరిదాకా మీదట చాలా నిస్పృహ చెందాడు. కన్నించిన ప్రతి వ్యక్తీ ఇతన్ని మోసంచేశాడు. అంతా అయిపోయాకగాని అసలు విషయం తెలిసేదిగాదు! అప్పుడు జరిగిందంతా భార్యకు విన్పించేవాడు! అందుకనే ఆవిడ...ఇప్పుడు ఇట్లు బయలుదేరి బయటికి ప్రయాణమయ్యే భర్తను ఉద్దేశించి - "ఏమండోయ్! బయట కాస్త జాగ్రత్తగా మసలుకోండి. రోజులు బావుండలేదు. నీతి, నిలకడ, న్యాయం, ధర్మం - అనేవాటికి అర్థపద్దం లేకుండా అయిపోయాయి? నాలుగు వైపులా నాగుబాములు పాకుకాడుతున్నట్లుని పిస్తుందినాకు! కళ్లుమూసుకొని నడిస్తే లాభంలేదు; కాస్త కనిపెట్టి కాలు కదపటం అవసరంకుమీ; లేకపోతే బతికటం భారమవుతుంది!" అని ఏకరువు పెడుతుంది.

ఈశ్వరభాయి బయటికొస్తూ అనుకునేవాడు - "నాభార్యనసేపనిలేదు! నలుగురూ ఎట్లా ఆలోచిస్తే, ఆవిడా ఆ పద్ధతిలోనే ఆలోచిస్తున్నది! 'కాస్త కనిపెట్టి నడవకుంటుంది!' అంటే ఏదో ఒక చెడ్డపని కర్చుమాసుకొని చేయమంటుంది!" ఈశ్వరభాయి ఇలాంటివాటికి తన మనస్సులో రవ్వంతకూడా చోటివ్వలేదు. ఏదో చేతనయినంతమటుకే నంచిని ఆచరిస్తూ...ముందుకు నడిచి వెళ్లాడు!

ఈశ్వరభాయి గుజరాతీ కథా రచయిత! చాలా కథలు రాశాడు. జీవితం అతి సామాన్యంగా గడిచిపోతున్నది. ఈ దేశంలో ఇతర రచయితలకు మల్లేనే ఈయన కూడా అద్దె ఇంట్లో కాపురముంటున్నాడు. బొంబాయిలో ఇల్లంటే 'ఒక చిన్న గది' అని అర్థం. ఆ గదిలోనే ఆయన మేనల్లుడూ కాయనకూడా వచ్చి వుంటున్నాడు. కాలేజీలో చదువు కుంటున్నాడట! ఈశ్వరభాయి ప్రౌఢ వయస్కుడు! భార్యకు పాతికసంవత్సరాలుంటాయి. ఈ కారణం చేతనే- ఉభయుల్లో ఏ ఒక్కరికీ బొంబాయి నగరవీధుల్లో చెట్టపట్టాల్ వేసుకొని నడిచివెళ్ళే ఆసక్తిలేదు. వీళ్ళ వయస్సు ఈ సరదాలన్నింటినీ అధిగమించింది. కనుక ఆ కుర్రవాడు వాళ్ళింట్లో వుండటం ఏమంత బాధాకరమని అనిపించలేదు. అయితే... రాబడి అంటూ ఏమీ లేనందున ఈశ్వరభాయి కుటుంబంలోకి ఎంతచిన్న ప్రాణిబచ్చినా భారరూపంగానే వుంటుంది. గుజరాతీలో కథలురాసే వాళ్ళకు చెప్పుకో తగినంత ఆదరంలేదు! ఏదో వ్యాపారం చేసుకొని బతక్క ఎందుకొచ్చిన సాహిత్యమని ఆ సమాజం వాళ్ళవాదన! వాళ్లు కేవలం నెమ్మదుగున్న బ్యాంక్ బ్యాలెన్సునుచూచిఆదరిస్తారేతప్ప- మనుషుల మొహాలనేపుచూచి వాళ్ళ నుంచి తినాన్ని ఆశించలేరు! అయితే ఈశ్వరభాయిని ప్రేమించే మిత్రులు లేకపోలేదు.

ఈశ్వరభాయి ప్రారంభంలో చాలా ఉత్సాహంగా వుండేవాడు; క్రమపడి అనేక రచనావ్యాసంగాలు చేశాడు! ప్రేమగీతాలురాశాడు; రాష్ట్రగానం చేశాడు. జైలుకెళ్ళాడు, వెళ్ళాక అక్కడ అనుభవించే కష్టాలు పద్యాల్లో వర్ణించాడు. పిడికిలిబిగించి ఉపన్యాసాలిచ్చే వ్యక్తుల మనస్తత్వాన్ని వివరించి, వాళ్లు అరెస్టు కావటం, ప్రజలు జయజయధ్వానాలు చేయటం, ఖద్దరు దండం మెడలో వేయటం - మొదలైన విషయాలు కథలుగాఅల్లి పత్రికలకు పంపించాడు! అవసరమయితే తను కూడా కార్యరంగంలోకి దుమకటానికి సిద్ధంగావున్న సమయం కనిపెట్టి ఈశ్వరభాయి తండ్రి - ఆయనకు పెళ్ళి చేసేశాడు.

ఈశ్వరభాయి భార్యమొహం చూట్టంతోటే వెనకటివన్నీ మరచిపోయాడు! దేశభక్తి ఎగిరిపోయింది. కవిత్వం రాయటం మానేశాడు.

రోజులు గడిచాయి. దేశంలో అనేక మార్పులు వచ్చాయి. ఒక పైపున కడుపు మాడుతున్నా... రొమ్ము విరుచుకొని స్వతంత్ర మొచ్చిందని చెప్పుకునే వ్యక్తులకొంత మంది అక్కడక్కడా కన్పించసాగారు. ఈరోజుల్లోనే ఈశ్వరభాయి వయసుగా ముగ్గురు బిడ్డల తండ్రి అయ్యాడు - యిద్దరు మగపిల్లలూ, ఒక ఆడపిల్ల! ఈ ముగ్గురూ ఈ మహాశయుడి కళ్లు తెరిపిడిని పడేట్టు చేశారు.

మార్గోపాయం లేక నాలుగైదు చోట్ల ఉద్యోగం చేశాడు. ఒకటి రెండు ఆఫీసుల్లో రెండు రోజులే పని చేయగలిగాడు; మరికొన్ని చోట్ల ఎంతో పళ్ళబిగువున సంవత్సరం చేసేప్పటికి తాతలదిగొచ్చారు. ఆఫీసు కుర్చీలలో కూర్చోటానికి తగిన శక్తి తనకులేదని ఈశ్వరభాయికి అర్థమైపోయింది. ఈ ఉద్యోగాల కారణంగా, ఉద్యోగాలు నిర్వర్తించేప్పుడు వ్యక్తులు కొన్ని బలహీనతలకు లోనవలసి రావటం ఈశ్వరభాయి మాశాడు; అది ఆయనకు సుతరామూ ఇష్టంలేదు? పైగా ఆ ఆఫీసుల్లో వ్యక్తికీ వ్యక్తికీ మధ్యన ఏవో అగాధాలున్నట్లు ఆయనకు భాసించింది. మనస్సులో ఈర్ష్యా, ఈసడింపు భావాలు నింపుకొని పైపైకి నవ్వుతూ కన్పించేవారు! ప్రేమ ఉట్టిపడుతున్నట్టు ఏవేవో ఇంటి సంగతులడిగేవారు! అందరూ పరోముఖ విషయాలు, భవ్యమైన భవనాల్లో - విలువగల దుస్తులు ధరించి కర్తా కర్మ క్రియలులేని పొడి పొడి మాటలు దొర్లిస్తూ కబుర్లు చెప్పుకునే వ్యక్తులంటే ఈశ్వరభాయికి తగని వెగటు పుట్టింది. నీతి, నిజాయితీలకు అక్కడ స్థానంలేదు. అక్కడున్నంతసేపైన్యం మరోచోట ఆయనకు కన్పించలేదు.

ఈ కారణంచేత ఆయన ఆఫీసుల్లో కూర్చోలేక పోయాడు. ఉద్యోగాలు నిర్వర్తించలేక పోయాడు. మృతి ప్రాయులకుమల్లే కన్పించే మనుషుల మనస్తత్వాన్ని తట్టుకోలేక - బయట పడ్డాడు. బయటపడి పత్రికలకు కథలు రాసుకుంటూ కాలక్షేపం చేయటం సాగించాడు. అయితే కథలురాయటం ఎంత తేలికో అంత కష్టం కూడాను. కథలు రాస్తున్నంతసేపూ ఏదో ఆనందంగానే వుంటుంది, కాని ఆపైని ఏదోబాధ వేధిస్తుంది. తన అనుభూతుల ఆధారంతో కథలలోని పాత్రలకు న్యాయం చేకూర్చాలని ప్రయత్నిస్తాడు. ఆ ప్రయత్నంలోనే తనూబాధపడేవాడు! తరిచి తరిచి సన్నివేశాలు సృష్టించేవాడు. పాత్రల చిత్రణ సమంగావున్నదోలేదోనని ఒకటికి రెండు పర్యాయాలు చదువుకునేవాడు! ఈ రకంగా ఆనాటి సామాజిక వ్యవస్థలో సామాన్య వ్యక్తుల కుటుంబ స్థితిగతుల్ని ఈశ్వరభాయి తన రచనల్లో ప్రతిబింబింపజేశాడు.

ఆ తరువాతనే దేశంలో నిరుద్యోగ సమస్యకుంతా భీషణరూపంతాల్చింది. తిండి గింజల ధరలు మిన్నుముట్టాయి. ఎంత శ్రమపడ్డా ఫలితం దక్కనిస్థితి ఏర్పడింది. ఈశ్వరభాయి కూడా కడగండ్ల పాలయ్యాడు. మధ్యతరగతి కుటుంబాలస్థితి దుర్భరంగా పరిణమించింది. ఈ వర్గానికి సంబంధించిన వ్యక్తులు నోరు నొక్కుకొని కూయన్నా లేకపోయే-పెదవి తెరచిన పాపాన పోలేదు. నిస్పృహతో జీవితమే మవుతూ పైపైకి దూత్రం సంధేరంగా కన్పించటానికే ప్రయత్నించారు!

విజయనగరంలో జరిగిన పళ్ళారి రాఘవ నాటకోత్సవాలలో సుపాకరు గురజాడ చిత్రపటావిష్కరణ

లోలోపల కుళ్ళిపోతూ పైపైన సువాసనలు పూసుకున్నారు.

పరిస్థితి ఇలావుంటే ఈశ్వరభాయి మాత్రం ఏంచేస్తాడు? బజారు మలుపుమీద ఒక్కక్షణం నిల్చొని చూశాడు-ఏదోముంచుక పోతున్నట్లు మనుష్యుల్ని తోసుకొని మరీ పరుగెడుతున్నారు! కాకుహారన్ విన్పిస్తేనే గజం ఎత్తున ఎగిరి పడుతున్నారు! ఏదోభయం, యింటికి చేరుకోవాలనే తొందర ప్రతి మనిషి మొహంమీదా కన్పించింది. ఈశ్వరభాయి ఆశ్చర్యపోయాడు - 'ఈమనుషులు ప్రతి చిన్నదానికి ఇంత భయపడిపోతే - పెద్ద పెద్ద ఆందోళనల్నీ, తోడేళ్ళనూ ఎలా ఎదుర్కోగలుగుతారు?'

ఈశ్వరభాయి తన కలం వృత్తి వదల్లేదు. కథలు వెనుటికంటె ఎక్కువగా రాస్తున్నాడు; అచ్చవుతున్నాయి; అయితే కథావస్తువు, సమస్యలు మారిపోయాయి! అందుకనే పత్రికలవాళ్ళు పారితోషికం మాట అలావుంచి - రచన అచ్చయిన కాపీలుమాత్రం జాగ్రత్తగా పంపుతూ వచ్చారు! ఇది చూచి భార్య-మీకు నోట్లో నాలుకలేదు!' అని సాధిస్తుంటుంది!

ఈశ్వరభాయికి నోట్లో నాలుక లేకపోలేదు! కాని ప్రతి విషయాన్నీ ప్రశాంతంగా ఆలోచించటం అలవాటు చేసుకున్నాడు! అందుకనే భార్య నోట్లో నాలుకలేదని అన్నప్పుడల్లా నవ్వి ఊరుకునేవాడు!

ఆ తరువాత ఒకరోజున ఈశ్వరభాయి ఇంట్లో ఆయన భార్య, మేనల్లుడు కలిసి ఒక అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు! ఆ సమావేశంలో ఈశ్వరభాయి కథలు రాయటం మానెయ్యాలనీ, ఏదో ఒక ఉద్యోగం సంపాయించుకొని నాలుగు రాళ్లు సంపాయించుకునే సాధనం చూసుకోవాలనీ తీర్మానించడమైంది.

'ఇప్పటిలాగా అయితే మాత్రం రోజులు గడవటం కష్టం!' అన్నది భార్య.

'అవును మామయ్యా! గడవటం కష్టమే అవుతుంది' అత్తకు వత్తాసు పలికాడు మేనల్లుడు.

ఈశ్వరభాయి ఇలాంటివే ఇంకా చాలా విన్నాడు. చేసేదిలేక సరే సన్నాడు! ఉద్యోగ ప్రయత్నం చేస్తానని వాళ్లిద్దరికీ మాటిచ్చాడు!

'ఎప్పుడో కాదు, రేపటినుంచీ ప్రయత్నం చెయ్యాలి! నగరంలో వున్న ప్రముఖ వ్యక్తులందరితోనూ పరిచయముందని చెబుతుంటారుగా?' అన్నది ఆయన భార్య!

'అయినా నీపిచ్చిగాని, పరిచయమున్న ప్రతివుణినీ ఉద్యోగాలిస్తారా ఏంటి? అయినా చెప్తాను!' ఈశ్వరభాయి సమాధాన పరచాడు భార్యకు!

అనుకున్న ప్రకారంగా ఈశ్వరభాయి ఆ రుద్రోరోజు కొంతకుంచ ముఖ్యమైన వ్యక్తుల్ని కలుసుకోటానికి బయలుదేరాడు! పత్రికల్లో అచ్చయిన రచనల కటింగులుకూడా వెంట తీసుకున్నాడు, ఎందుకయినా మంచిదని! గడ్డంచేసుకొని ఆ చిందిపోయిన చెప్పులే కాళ్ళనవేసుకొని ఉద్యోగం ఇవ్వమని అడగటం ఎలాగా అని లోలోపల గుంజాటన పడుతూ బజారున పడ్డాడు.

ఇక ఈశ్వరభాయి సతీమణి మనస్సులో కోరికలు అంబరాన్ని అంటుతున్నాయి. ఎక్కడో పెట్టి అడుగున దాచివుంచిన మూడు రూపాయల చిల్లర తెచ్చి భర్త చేతికిచ్చింది - ఖర్చుల కోసం! ఈశ్వరభాయి ఈ చిల్లరంగా బొంబాయి నగరం లోపలికి ప్రయాణం మళ్ళాడు.

♦ ♦ ♦

వరసగా మూడురోజులు ఈశ్వరభాయి మిత్రుల్నీ, ముఖ్యుల్నీ కలుసుకున్నాడు. ఉదయమెళ్లి రాత్రిపొద్దుపోయి ఇల్లుచేరుకునేవాడు. ఈమధ్య కాలంలో సాహిత్య చర్చలు జరగేవి. అంతేగాని ఎవరూ - 'ఏం భాయి! కుటుంబం ఎలా గడుస్తున్నది?' అని అడిగిన పాపానపోలేదు. ఈయన పని గట్టుకొని వాళ్లలో 'రోజులు చాలా గడ్డుగా వున్నాయి బ్రదర్!' అని చెప్పనూలేదు. ఈశ్వరభాయికి నోరు తెరవటానికే చాలాబిడియంగావున్నది. ఇతరులను దేబిరించటం ఎందుకోఇష్టం కలగటంలేదు. చివరకు ఎట్లాగయితేనేం - ఒక ప్రాణమిత్రుడ్ని పలకరిస్తూ పాటించి - అతనను సూచించి వ్యక్తుల్ని కలుసుకున్నాడు; తన విషయం వివరించి చెప్పాడు వాళ్ళకు!

ఈశ్వరభాయిలో ఏదో ఆశ బెలూన్ కురుల్లో ఊబుట ప్రారంభమయింది. అంతే! రోజులు యథాప్రకారంగా గడిచిపోతున్నాయి.

ఇక ఈశ్వరభాయి భార్య ఏదో కొప్ప ఉద్యోగం తన భర్తకు లభించబోతుందని భూహించుకొని పుట్టి తిబ్బిబ్బులవుతోంది. లక్ష్మీదేవి అతి త్వరలోనే వాళ్ళ గుమ్మం తొక్కబోతుందని భావిస్తుంది!

ఈశ్వరాభాయి అరోజు భోంచేసి ఏదో పత్రిక తిరగేస్తూ కూచున్నాడు. ఇంతలోనే ఎవరో బయట తలుపు తట్టిన శబ్దమయింది.

'యోధీగారి నౌకరయి వుంటాడు' మేనల్లుడు నెల్లగా అన్నాడు.

'ఇంటి యజమాని అద్దె అడగటానికి వచ్చివుంటాడు'-భార్యఅన్నది.

ఈశ్వరభాయికి అందరూ ఒకటే! లేచితనే తలుపు తెరిచాడు.

— 'ఏమోయ్ హరి! ఏమిటి విశేషం?'

— 'ఏం లేదండీ మెహతాగారు ఈ ఉత్తరం మీకిచ్చి రమ్మన్నారు'

భార్య పగిలిన గ్లాసు జాగ్రత్తగా అంటించిన కిరసనాయిలు లైటు తీసుకొచ్చింది దగ్గరగా!

— 'ఏవండ! ఏం రాశారు?

— ఏమీలేదు, త్వరగా ఒకసారి కలుసుకోమన్నారు!

— 'అలాగా!...ఇదుగో చూడు బాబూ! కాస్తకూర్చో; టీ పెడతాను!'

వాళ్ళి వెళ్ళిపోయాక హోంశాఖ అత్యవసర సమావేశం జరుగింది!

— భగవంతుడు నా ప్రార్థన విన్నాడు! మెహతాజీ బహుశా ఉద్యోగానికి పిలిచి వుంటాడు!

— 'నిజం అత్తా! అదే అయి వుంటుంది.'

"ఏమో చూద్దాం! ఉద్యోగ విషయమే అయివుంటుంది" ఈశ్వరభాయి మెహతా ఉత్తరం మరోసారి చదువుకున్నాడు. మరొకసారి ఆయన మొహం విప్పారింది.

"ఏమండోయ్! మీతో ఇప్పుడే చెబుతున్నాను వినండి. నేను ఏదు కొబ్బరికాయలు మొక్కుకున్నాను. పైకమాసణ చేయకూడదు!"

ఈశ్వరాభాయి భార్య మనస్సు కష్టపెట్టి దలచలేదు! ఒక్క క్షణం పాటు దోకుకున్నాడు — 'అవునూ, నీ చిలిమాటేమిటి?'

"అవన్నీ తరువాత చూచుకుందాం లెండి! ముందు వెళ్ళటానికి అవీఇవీ సర్దుకోండి. మీ చొక్కా, ధోవతీ నిమిషాలమీద ఉతికి ఆరేస్తాను! మీ అల్లుడుగారు చెంబుకింద ఇస్త్రీ కూడా చేస్తారు!"

పాపం ఈ గుజరాతీ ఇల్లాలు ఏవేవో కలలు కంటోంది. నిర్ధనత్వం ప్రతిమూరా ఆవిడ కలల్ని భగ్నం చేస్తూనే వచ్చింది! కాని ఇంతగానూ ఆవిడకు తన భర్తపట్ల అమితగౌరవం! బాగా చదువు

(మరో రెండు పేజీలో)

మానవోయిన కథారచయిత

మూలం: శ్రీ పరదేశి

అనువాదం: శ్రీ డి. మహీధర్

క్రాంతమం మనుషులు జీవితంలో ఎన్నాటి కుట్రలూ, కుతంత్రాలూ పన్నినా లోకుల నెత్తిమీద చేయిపెట్టి ఎంగుకు ఎంగుకు అంటూ ఉంటారు. అయినే నీతి నియమాన్ని తు. పాలించి చివరకు వాళ్ళు ముసుగన్న దేవుడు వాళ్ళన్నదీ అంటే అదీలేదు. మిమ్మల్ని విడిచి మీదట్టుకుడుపుకిక్కుర్తి కోసం ఆగడ్డీ ఈగడ్డీ కరవక నిత్యగా ఉండటానికేఇష్టపడతారు. సరిగ్గా... ఈశ్వరభాయి ఇలాంటివ్యక్తుల్లోఒకడు. లక్ష్మిని ప్రసన్నం చేసుకోలేని వ్యక్తుల్లో అగ్రగణ్యుడు. లక్ష్మి ప్రసన్నం కావటంటే మాటలా... రాజకీయ నాయకుడి సృత్యువు మల్లేనే అది వెనక నుంచివచ్చి వీపు తడుతుంది. అట్లా తట్టినప్పుడు పట్టుకోగలిగిన సామర్థ్యం అందరికీ వుండదు. ఆ సామర్థ్యం లేనప్పుడు లక్ష్మీదేవి మనుషుల మొహాలమీద గాడిద తన్నులతన్ని మరీ శలవు తీసుకుంటుంది!

ఇక ఈశ్వరభాయికి లక్ష్మి ప్రసన్నం కానూలేదు; గాడిద తన్నులు తిన్ని శలవు పుచ్చుకోనూలేదు! అథవా ఆ లక్ష్మీదేవి ప్రత్యక్షమయినా... దాన్ని స్తోత్రంచేసి ఇంట్లో కూర్చోబెట్టకు చేయ మూసుకుంటాయి. ఈ మహాశయుడికి తెలియనుకూడా లేదు.

ఈశ్వరాభాయి ఈశ్వరుడికిమల్లేనే చాలా అమాయకుడు, నిర్గుణుడూ! ఈశ్వరుడు మనుష్యసృష్టితోపాటు పక్షుల్నీ జంతువుల్నీ సృష్టించి ఆఖరున విచారించినట్లే - ఈశ్వరభాయి కూడా ప్రాపంచిక వైషమ్యాల్ని ఎదుర్కొని చివరిదాకా మీదట చాలా నిస్పృహ చెందాడు. కన్పించిన ప్రతి వ్యక్తీ ఇతన్ని మోసంచేశాడు. అంతా అయిపోయాకగాని అసలు విషయం తెలిసేదిగాదు! అప్పుడు జరిగిందంతా భార్యకు విన్పించేవాడు! అందుకనే ఆవిడ...ఇప్పుడు ఇట్లు బయలుదేరి బయటికి ప్రయాణమయ్యే భర్తను ఉద్దేశించి - "ఏమండోయ్! బయట కాస్త జాగ్రత్తగా మసలుకోండి. రోజులు బావుండలేదు. నీతి, నిలకడ, న్యాయం, ధర్మం - అనేవాటికి అర్థపద్దం లేకుండా అయిపోయాయి? నాలుగు వైపులా నాగుబాములు పాకుకాడుతున్నట్లుని పిస్తుందినాకు! కళ్లుమూసుకొని నడిస్తే లాభంలేదు; కాస్త కనిపెట్టి కాలు కదపటం అవసరంకుమీ; లేకపోతే బతికటం భారమవుతుంది!" అని ఏకరువు పెడుతుంది.

ఈశ్వరభాయి బయటికొస్తూ అనుకునేవాడు - "నాభార్యనసేపనిలేదు! నలుగురూ ఎట్లా ఆలోచిస్తే, ఆవిడా ఆ పద్ధతిలోనే ఆలోచిస్తున్నది! 'కాస్త కనిపెట్టి నడవకుంటుంది!' అంటే ఏదో ఒక చెడ్డపని కర్చుమాసుకొని చేయమంటుంది!" ఈశ్వరభాయి ఇలాంటివాటికి తన మనస్సులో రవ్వంతకూడా చోటివ్వలేదు. ఏదో చేతనయినంతమటుకే నంచిని ఆచరిస్తూ...ముందుకు నడిచి వెళ్లాడు!

ఈశ్వరభాయి గుజరాతీ కథా రచయిత! చాలా కథలు రాశాడు. జీవితం అతి సామాన్యంగా గడిచిపోతున్నది. ఈ దేశంలో ఇతర రచయితలకు మల్లేనే ఈయన కూడా అద్దె ఇంట్లో కాపురముంటున్నాడు. బొంబాయిలో ఇల్లంటే 'ఒక చిన్న గది' అని అర్థం. ఆ గదిలోనే ఆయన మేనల్లుడూ కాయనకూడా వచ్చి వుంటున్నాడు. కాలేజీలో చదువు కుంటున్నాడట! ఈశ్వరభాయి ప్రౌఢ వయస్కుడు! భార్యకు పాతికసంవత్సరాలుంటాయి. ఈ కారణం చేతనే- ఉభయుల్లో ఏ ఒక్కరికీ బొంబాయి నగరవీధుల్లో చెట్టపట్టాల్ వేసుకొ